క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



బందోబస్తును పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ సోమవారం పరిశీలించారు. ఆయన వెంట ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజుతో పాటు సిబ్బంది ఉన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి సందర్శించారు. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, నాయకులు మొగుదాల రమేష్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సుర్కంటి నవీన్‌రెడ్డి, పాక చిరంజీవి, దేప రాజు, బొడిగె బాలకృష్ణ, గోశిక వినయ్, సందగళ్ల సతీష్, తొర్పునూరి రవి, లక్ష్మణ్ ఉన్నారు.

అకాల వర్షంతో అవస్థలు



భూదాన్‌పోచంపల్లి : పోలింగ్ బూత్ ఎదుట మట్టి పోసి చదును చేస్తున్న సిబ్బంది

సంస్థాన్ నారాయణపురం: మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి జనగాంలోని పోలింగ్ కేంద్రం అవరణలో వర్షపు నీటితో నిండిపోయింది. వర్షపు నీటితో ఓటర్లు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలో ఆదివారం రాత్రి భారీవర్షం కురిసింది. దీంతో పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ఆవరణలో వర్షపునీరు నిలిచా యి. దీంతో ఓటర్లు ఇబ్బంది పడకుండా అధికారులు జేసీబీతో కందకం తీసి నీటిని తొ లగించారు. అలాగే మట్టిపోసి చదును చేశారు.

తడిసిన ధాన్యం



ఐకేపీ కేంద్రంలో తడిసిన ధాన్యం బస్తాలు

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయ్యాయి. కనుముకుల గ్రామంలోని ఐకేపీ కేంద్రంలో కాంటా చేసిన సుమారు 2800 బ్యాగుల ధాన్యం పాక్షికంగా తడిసింది. అదేవిధంగా పోచంపల్లి, జూలూరు, హైదర్‌పూర్ పీఏసీఎస్ కేంద్రాలలో మరో 2వేల బ్యాగుల ధాన్యం తడిసింది. పలు కేంద్రాల్లో ధాన్యం కుప్పల కిందికి వర్షపు నీరు చేరింది. అయితే రైస్‌మిల్లుల్లో ధాన్యం నిల్వచేయడానికి గోదాములు ఖాళీ లేవు. లోడ్ చేసిన లారీలు కూడా వెంటనే అన్‌లోడ్ కానీ కారణంగా ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. ఆదివారం మండలంలో కురిసిన వర్షానికి 45.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని అధికారులు తెలిపారు.

భువనగిరి నియోజకవర్గంలో 30వేల మెజార్టీ ఖాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 30వేల మెజార్టీ వస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు కాంగ్రెస్ ప్రజాపాలనను నమ్మారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేశారని అన్నారు. దశల వారీగా అన్ని స్కీమ్‌లను అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేష్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, నాయకులు తడక రమేష్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, తడక గౌరీశంకర్, అంకం పాండు, సృజన, రుద్ర చందు, జయసూర్య, ఉప్పలయ్య, చెన్నబత్తిని బుడ్డ యాదగిరి, మల్లేశ్, భోగ నర్సింహ, నాగేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

సీబీఎస్‌ఈ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి : పట్టణంలో జీనియస్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు సీబీఎస్‌ఈ పదో తరగతి ఫలితాలల్లో ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన సీహెచ్ చిన్మయి 461/500, జి. అక్షిత 446/500, స్వరహాసిని 433, ఈ. అశ్లే 422, సంహిత 420 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి అభినందించారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులుదీరిన ఓటర్లు
- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు
- అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు



భువనగిరి : ఓటు వేసేందుకు బారులుదీరిన మహిళలు



భూదాన్‌పోచంపల్లి: భీమనపల్లిలో ఓటేసేందుకు క్యూ కట్టిన ఓటర్లు



మోత్కూరు : ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న మహిళలు



మోటకొండూరు: చాదలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు



రామన్నపేటలో..



ఆలేరురూరల్ : బహదూర్‌పేటలో..



యాదగిరిగుట్ట: ఓటు హక్కును వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్స్



గుండాల : వస్తాకొండూర్‌లో

భువనగిరి : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలో 53 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 85 పోలింగ్ కేంద్రంలో ఆలస్యంగా వచ్చిన మహదేవ్, మహాలక్ష్మిలను ఓటు వేసేందుకు అధికారులు నిరాకరించారు. అక్కడే ఉన్న పార్టీ నాయకులు అధికారులతో వాదించారు. ఇదే పోలింగ్ కేంద్రంలో మధ్యాహ్నం తర్వాత సుమారు 15 నిమిషాల పాటు ఈవీఎం మొరాయించింది.

భువనగిరి రూరల్ : మండలవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని నందనం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఈవీఎం మిషన్లు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. నందనంలో 30 నిమిషాలు, నాగిరెడ్డిపల్లిలో 50 నిమిషాల పాటు అదనంగా పోలింగ్ కొనసాగించారు. మండలంలోని చందుపట్ల గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని రాబర్ట్ సింగ్ క్షత్రియయం సందిర్శంచారు.

బీబీనగర్: మండలవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద బారులుదీరారు. మండల వ్యాప్తంగా 80శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ శ్రీధర్ తెలిపారు.

తుర్కపల్లి: మండలవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. మొత్తం 24, 018 ఓట్లు పోలయ్యాయి. 87.58శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ సరళిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. మండలంలో 75పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు . మొత్తం 64, 213మంది ఓటర్లు ఉండగా 55042 ఓట్లు పోలయ్యాయి. 85.72శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. 27వ నంబర్ పోలింగ్ బూత్‌లోని ఈవీఎం మొరాయించడంతో పది నిమిషాల ఆలస్యంగా పోలింగ్ మొదలయ్యింది. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని 26వ నెంబర్ బూత్‌లో 36ఓట్లు పోలయ్యాక ఈవీఎం మిషన్ మొరాయించింది. గంటసేపటి తర్వాత తిరిగి పోలింగ్‌ను తిరిగి ప్రారంభించారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను రాచకొండ పోలీస్ కమీషనర్ తరుణ్‌జోషి పరిశీలించారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో వ్యక్తి ఓటు వేయడానికి వెళ్లి ఈవీఎంలోని బటన్‌ను బలంగా నొక్కాడంతో ఈవీఎంలో ఆ బటన్ లోనికి దిగిపోవడంతో కొంత ఓటింగ్‌కు అంతరాయం కలిగింది. అరగంట వ్యవధిలోనే మరో ఈవీఎంను ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను కొనసాగించారు. మండల వ్యాప్తంగా మొత్తం 29,022 మంది ఓటర్లుండగా 25,461 ఓట్లు పోలయ్యాయి. 87.73 శాతం పోలింగ్ నమోదైంది.

గుండాల : మండలవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 25, 656 ఓటర్లు ఉండగా 20, 122 మంది తమ ఓటును వినియోగించుకున్నారు. 78.43 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు.

రాజాపేట : మండలవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 29, 700 ఓట్లు ఉండగా 24, 295 ఓట్లు పోలయ్యాయి. 81.80 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. జాల గ్రామంలో మాక్‌పోల్ నిర్వహిస్తుండగా కాసేపు ఈవీఎం మొరాయించింది. అనంతరం సరిచేసి పోలింగ్ ప్రారంభించారు. సింగారం గ్రామంలోని 86వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంపై చేతిగుర్తు పక్కనే సిరా ఇంకుతో గుర్తు ఉందని ఆ గుర్తుపైనే ఓటు వేయాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తుండటాన్ని గమనించిన బీజేపీ నాయకులు ప్రొసైడింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గమనించి ఈవీఎంపై ఉన్న సిరాగుర్తును కనపడకుండా తెల్ల పేపర్‌తో కవర్‌చేసినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు పోలింగ్ నిలిపివేయాలని కోరడంతో మాకు ఆ అధికారం లేదని లిఖితపూర్వక ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రొసైడింగ్ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 81 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం 27,928ఓటర్లు ఉండగా 22, 661ఓట్లు పోలయ్యాయి.

అడ్డగూడూరు : మండలవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. మండలంలోని పలు గ్రామాల్లో ఓటరు స్లిప్పులను పూర్తి స్థాయిలో పంపిణీ చేయకపోవడంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. మండలంలో మొత్తం 22,769 మంది ఓటర్లు ఉండగా 74.07 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామేల్ ధర్మారంలో తన భార్య యాదమ్మతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మోత్కూరు : మండలంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 27,074 మంది ఓటర్లు ఉండగా 20, 339 ఓట్లు పోలయ్యాయి. 75.12 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మోత్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 1వ, 3వ, మండలంలోని అనాజీపురం గ్రామం బూత్‌లలో గంట పాటు ఈవీఎంలు మొరాయించడంతో ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మండల పరిధిలోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. తహసీల్దార్ డి.రాంప్రసాద్ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను, ప్రత్యేక పోలీస్ అధికారి, సీఐ మోతీరామ్ బందోబస్తును పర్యవేక్షించారు.

మోటకొండూర్: మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన ఎంపీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 20,710 ఓటర్లుండగా 82.97 శాతం పోలింగ్ నమోదైంది. ముత్తిరెడ్డి గూడెం పోలింగ్ కేంద్రంలో మాక్ పోలింగ్ అనంతరం పోలింగ్ క్లోజ్ బటన్ నొక్కి ఓటు వేయగా ఎర్రర్‌గా వచ్చింది. దీంతో వెంటనే సెక్టోరల్ ఆఫీసర్ ఈవీఎం ఆపరేటర్ వచ్చి సరి చేశారు. దీంతో 10నిమిషాలు ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. చందేపల్లి గ్రామంలోని 235 పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలో ఓటరు బలంగా నొక్కడంతో బటన్ లోనికి వెళ్లింది. దీంతో గంటపాటు పోలింగ్ నిలిచిపోయింది.

రామన్నపేట : లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారం మండలవ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 44,800ఓటర్లు ఉండగా 35007 ఓట్లు పోలయ్యాయి. 78.14శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. వెల్లంకిలోని తొమ్మిదవ బూతు ఉదయం 9గంటల సమయంలో ఈవీఎం మొరాయించడంతో గంటపాటు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. ఓటర్లు గంటపాటు నిరీక్షించాల్సి వచ్చింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మండలకేంద్రంతోపాటు సిరిపురం, వెల్లంకి గ్రామాల్లో పర్యటించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ పి.మల్లయ్య గ్రామాల్లో పర్యటించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9 గంటలలోపు పోలింగ్ కాస్త మందకొడిగా జరిగింది. అనంతరం ఓటర్లు ఓటు వేయడానికి రావడంతో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు కన్పించాయి. మండల వ్యాప్తంగా 43,269 మంది ఓటర్లు ఉండగా 37,536 ఓట్లు (86.75 శాతం) పోలయ్యాయని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి పెద్దగూడెంలో, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ కనుముకుల గ్రామంలో, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ పట్టణ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఏసీపీ మహేశ్వర్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డితో పాటు ఆరుగురు ఎస్‌ఐలు, 70 మంది పోలీస్‌సిబ్బందితో పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. మండలంలోని జూలూరు, పోచంపల్లి పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే భువనగిరి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించారు. అలాగే బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ పోచంపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

వలిగొండ : లోక్‌సభ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి ఓటర్ల ఉత్సాహంగా క్యూలైన్లో నిలబడి ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 39,540 ఓటర్లుడంగా 33,721 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 85.28శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. 100వ పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి వచ్చిన చిలువేరు శ్రావణి ఓటును అప్పటికే ఎవరో వేశారు. దీంతో నా ఓటు ఎవరు వేసారో తెలియజేయాలని ఆమె ఎన్నికల అధికారులను నిలదీశారు. శ్రావణితో టెండర్ ఓటు వేయించారు. పలువురు నాయకులు దొంగ ఓటు వేసింది ఎవరో తెలపాలని ఎన్నికల అధికారులతో వాగ్వా దానికి దిగారు. దీంతో పోలీస్‌లు అడ్డుకుని సర్దిచెప్పారు.



సంస్థాన్ నారాయణపురం : వాచ్యాతండాలో ఓటు వేసేందుకు క్యూ లైన్‌లో నిల్చున్న ఓటర్లు



ఆలేరులో ఓటు వేయడానికి వీల్ చైర్‌లో వస్తున్న డాక్టర్ నాగేంద్ర స్వామి

ఆలేరురూరల్ : మండల పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్, కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిలు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను వేర్వేరుగా పరిశీలించారు. మొత్తం 34541 ఓట్లు ఉండగా 78.77శాతం ఓట్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీలోని 184 పోలింగ్ బూత్‌లో గొర్రె రజిత ఓటు వేయడానికి వెళ్లగా అంతకుముందే తన ఓటు వినియోగించుకున్నారని అక్కడున్న అధికారులుతెలిపారు. తా ను ఓటు వేయడానికి ఇప్పుడే వచ్చానని నా ఓటు ఎవరూ వేశారో చెప్పాలని నిలదీసింది.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటిలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యాదగిరిగుట్టలో మొత్తం 40, 289 ఓటర్లుండగా 33,564 ఓట్లు పోల య్యా యి. 83.31శాతం పోలింగ్ నమోదైంది.అంధులు ప్రత్యేక ఆటోలో వచ్చి భుజం భుజం పట్టుకోని పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఓటు వేశారు. ఇక ట్రాన్స్ జెండర్స్ సుమారు 21 మంది తమ ఓటును వేశారు. కొత్త గుండ్లపల్లిలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



భువనగిరిరూరల్ : వీల్ చైర్‌లో వృద్ధురాలిని తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు



చౌటుప్పల్ : ఓటరు స్లిప్పులు చూపుతున్న ఓటర్లు



చౌటుప్పల్ : పోలింగ్ బూత్‌ను సందర్శిస్తున్న రాచకొండ సీపీ తరుణ్‌జోషి



రాజాపేట : వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న ఎన్నికల సిబ్బంది



భువనగిరిరూరల్ : పిల్లలను ఎత్తుకుని వచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్న తల్లులు



భూదాన్‌పోచంపల్లి : సిరా గుర్తును చూపిస్తున్న యువతులు, మహిళలు



యాదగిరిగుట్ట: ఓటేసి వస్తున్న వృద్ధురాలు



రామన్నపేట : సిరా గుర్తు చూపిస్తున్న పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్య



మోత్కూరు : సిరాగుర్తును చూపిస్తున్న యువతులు



ఆత్మకూరు(ఎం) : క్యూలో నిల్చున్న ఓటర్లు



తుర్కపల్లి : ఓటు వేయడానికి క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లు



బొమ్మలరామారం : పోలింగ్ కేంద్రంలో బారులుదీరిన ఓటర్లు



బీబీనగర్: భట్టుగూడెంలో ఓటేసేందుకు బారులుదీరిన ఓటర్లు



వలిగొండ : నాతాళ్లగూడెంలో ఓటు వేయడానికి క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లు



అడ్డగూడూరు : అజీంపేటలో ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

పోలింగ్ సరళిని పరిశీలించిన బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు మాట్లాడు తూ ఓటర్లంతా ప్రధాని నరేంద్రమోదీకి అండగా నిలిచారన్నారు. దేశంలో ఎవరు ప్రధానమంత్రిగా ఉండాలనే అంశంపై జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలంతా మోదీ వెంటే నిలిచారన్నారు. ఇతర పార్టీల నాయకులు ఎన్ని రకాల ప్రలోభాలకు గురిచేసినా ఓటర్లు మాత్రం పెద్ద మనస్సుతో బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తమ పార్టీకి ఓటు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలో 400సీట్లతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్య, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, వనం ధనుంజయ్య, గోశిక విఠలేశ్వర్, భావనాఋషి, ధనుంజయ్య, పోలోజు శ్రీనివాస్‌చారి, గోశిక పురుషోత్తం, వెంకటాచారి, గోశిక భాస్కర్, కడారి అయిల య్య, ఊదరి రంగయ్య, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, పర్నె శేఖర్ రెడ్డి, బాతరాజు గణేష్, లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

భువనగిరి రూరల్ : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్‌లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని వడపర్తి గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, అనంతారం గ్రామంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, బొమ్మాయిపల్లి గ్రామంలో జిట్టా బాల కృష్ణారెడ్డి, రాయగిరిలో యాదగిరిగుట్ట ఈఓ బాస్కర్‌రావు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

యాదగిరిగుట్ట రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్‌లో పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని వంగపల్లి లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,సైదాపురం గ్రామంలో ప్రభుత్వ వి ప్ బీర్ల ఐలయ్య ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పారుపల్లిలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్-సువర్ణ దంపతులు, మండలంలోని కూరెల్లలో డీఎల్‌డీఏ ఉమ్మడి జిల్లా మాజీ చైర్మన్ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి-పూలమ్మ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని 254 పోలింగ్ బూత్‌లో సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని వర్కటపెల్లిలో మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.



భువనగిరి రూరల్ : సిరా గుర్తును చూపిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామంలో సోమవారం మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రఘునాథపురంలో బీర్‌ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ తుంగ బాలు, రేణికుంట, జాల గ్రామాల్లో మదర్‌డెయిరీ డైరెక్టర్లు చింతలపురి వెంకట్‌రాంరెడ్డి, గొల్లపల్లి రాం రెడ్డిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మోత్కూరు : మండలంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో పలువురు ప్రముఖులు పాల్గొని ఓటు హక్కు వినియోగంచుకున్నారు. మోత్కూరులోని జడ్పీ పాఠశాలలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ దంపతులు, మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అనాజీపురం గ్రామంలో ఎన్‌ఆర్‌ఐ యువతులు తరుణి, విశాలాక్ష్మి, మోత్కూరు జడ్పీ పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహా రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



సంస్థాన్ నారాయణపురం : సిరా గుర్తును చూపిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

రామన్నపేట : మండలంలోని బోగారంలో సోమవారం హైకోర్టు జడ్జీ కూనూరు లక్ష్మణ్‌గౌడ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వెల్లంకిలో పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, మునిపంపులలో సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్, సిరిపురంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్ ఇంద్రపాలనగరంలో ఎంపీపీ పూస బాలమణిబాలనర్సింహ ఓటుహక్కును వినియోగించు కున్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండలానికి చెందిన పలువురు నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. లింగవారిగూడెంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి దంపతులు, సంస్థాన్ నారాయణపురంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ దంపతులు, మల్లారెడ్డిగూడెంలో చల్లమల్ల కృష్ణారెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.



ఆత్మకూరు(ఎం): పారుపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న బూడిద భిక్షమయ్య



సిరా గుర్తు చూపిస్తున్న తీన్మార్ మల్లన్న

తుర్కపల్లి: కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న సోమవారం మండలంలోని మాధాపూర్ లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.